ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 39 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం 23 మే 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# దేశ సగటు కంటే వేగంగా తెలంగాణ వృద్ధి

## 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం



### తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం

### పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు

### విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు

### రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు వడ్డీ లేని రుణాలు

### బ్యాంకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం):**

సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ÷నాన్స్ లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ..మిగతా 2లో




### భూ ఆక్రమణలపై ఎందుకు


# స్పందించడం లేదు

### భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ

### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం):**

కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నంపెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. శంషాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు 90 ఎకరాల సీలింగ్ భూమిని తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో ఉత్తర్వులు ఇచ్చి వేల కోట్ల భూమిని దోపిడీ ఎలా చేశారో ఏసీబీ దాడిలో దొరికారు. అయినా కూడా ఇలాంటి వాటిపై రేవంత్ రెడ్డి దృష్టి పెట్టడని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ధాన్యం కొనుగోళ్ల పై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదని మండిపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా వడ్లు కొనక 45 రోజుల్లో 10 మంది చనిపోతే ఒక్కరు కూడా చనిపోలేదని సివిల్ సప్లైస్ ..మిగతా 2లో




# కిడ్నీ మార్పిడి చికిత్సల్లో నిమ్స్ ఘనత

### వైద్య బృందాన్ని అభినందించిన సిఎం రేవంత్

**హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం):**

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఔఎఓ÷ూ) కిడ్నీ మార్పిడి చికిత్సలో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2,000 కిడ్నీ ట్రాన్స్‌పాంట్స్ పూర్తి చేసింది. కిడ్నీ మార్పిడిలో దక్షిణ భారత దేశంలో నిమ్స్ నంబర్ వన్‌గా నిలిచింది. దేశంలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో గుజరాత్‌లోని ఐకేడీఆర్సీ మొదటి స్థానంలో ఉంది. రెండో స్థానంలో లూథియానా క్రిస్టియన్ కాలేజీలో ఉండగా.. నిమ్స్ మూడో స్థానంలో నిలిచింది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ 2,000 మందిలో 1,900 మంది అంటే 95? మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవటం విశేషం. 2023 జనవరి నుంచి గడిచిన మూడేళ్ల నాలుగు నెలల్లోనే.. 500 కిడ్నీ మార్పిడిలు చేసి నిమ్స్ రికార్డు నెలకొల్పింది.

# బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు



### ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

### మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక

**హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం):**

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది ..మిగతా 2లో

### ఐఎఎస్ తల్లిదండ్రుల పిల్లలకు

# రిజర్వేషన్లు అవసరమా?

### సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు

### పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

### మిగతా వారికి కూడా ఈప్రయోజనం అందవద్దా

### కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను

### ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా



**న్యూఢిల్లీ, మే 22 (ప్రభాత ఉదయం):**

రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులైె, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న ..మిగతా 2లో




# వివాదంగా త్రిభాషా విధానం

### మూడు భాషలు తప్పనిసరి చేయడంపై సవాల్

### సుప్రీంలో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు

**న్యూఢిల్లీ, మే 22 (ప్రభాత ఉదయం):**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తొమ్మిదో తరగతి విద్యార్థులకు మూడు భాషల బోధనను తప్పనిసరి చేస్తూ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం ఇప్పుడు న్యాయ వివాదానికి దారితీసింది. బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తరఫున దాఖలైన ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు సీనియర్ ..మిగతా 2లో



# వడదెబ్బతో భూపాలపల్లిలో నలుగురు మృతి

**వరంగల్, మే 22 (ప్రభాత ఉదయం):**

తెలంగాణలో ఎండలు రోజురోజుకీ మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నిప్పులకొలిమిలా మారింది. భూపాలపల్లిలో వడదెబ్బతో ఒక్కరోజే నలుగురు మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. రేగొండ మండలం భాగిర్తిపేటకు చెందిన యాకూబ్(45), ..మిగతా 2లో

# దేశ సగటు కంటే వేగంగా తెలంగాణ వృద్ధి

మొదటి పేజీ తరువాయి...

ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం-అభివృద్ధి రెండింటిని జోడెడ్లుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉ ందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు. నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధనరంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత,

బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు. ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2? గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతంతో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం ?2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం ?4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్,ధాన లక్ష్యాలుగా నిర్దేశిరచుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు.

హిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలను ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

## భూ ఆక్రమణలపై ఎందుకు స్పందించడం లేదు

మొదటి పేజీ తరువాయి...

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సిగ్గు లేకుండా అబద్దాలు ఆడుతున్నారు. మంత్రి సొంత జిల్లాలో మహ్మద్ నసీరుద్దీన్ అనే రైతుల ధాన్యం రాశిపైనే మృతి చెందాడన్నారు. జనగామ జిల్లా ఏనెబావిలో కాంటాలు పెట్టడంలేదని కాంగ్రెస్ కార్యకర్తలే ఆందోళన చేరన్నారు. ఇనేక సంఘటనలు జరిగాయన్నారు. ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి, ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు. రాష్ట్రంలో ఇప్పటివరకు 35? ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు. కానీ రేవంత్ రెడ్డి, అతని మంత్రులు 80? కొనుగోలు చేశామని అబద్దాలు చెప్తున్నారని మండిపడ్డారు. రైతుల ఇబ్బందుల మీద అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఊరికైనా పోదాం.. ఎక్కడన్నా మీరు చెప్పినట్లు 80 శాతం పంట కొనుగోళ్లు చేశారని నిరూపిస్తే మేము ఏ శిక్షకైనా సిద్ధమని రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్ విసిరారు. రేవంత్‌లో అగౌరవంగా మాట్లాడే భాష తనకు రాదన్నారు.

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు

మొదటి పేజీ తరువాయి...

నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ఎ÷-÷-లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## వివాదంగా త్రిభాషా విధానం

మొదటి పేజీ తరువాయి...

ముకుల్ రోహత్గి ప్రస్తావించారు. విద్యా సంవత్సరం మధ్యలో అకస్మాత్తుగా తొమ్మిదో తరగతి నుంచి మూడు భాషలను తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులపై తీవ్రమైన మానసిక, విద్యాపరమైన భారం పడుతుందని రోహత్గి కోర్టుకు వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా విధానానికి ఇది పూర్తిగా భిన్నంగా ఉందని, దీనివల్ల అటు విద్యార్థుల్లో, ఇటు విద్యాసంస్థల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై త్వరితగతిన విచారణ జరపాలని ఆయన ధర్మాసనాన్ని అభ్యర్థించారు. జాతీయ విద్యా విధానం (ఔఇఖ) సిఫార్సుల మేరకు సీబీఎస్ఈ విద్యా చట్రంలో మార్పులు చేస్తూ,9, 10 తరగతుల్లో విద్యార్థులు కచ్చితంగా మూడు భాషలను అందులో రెండు భారతీయ భాషలను చదవాలనే నిబంధనను తీసుకు వచ్చింది. అయితే, తగిన ముందస్తు ప్రణాళిక లేకుండా, కోర్సుల మధ్యలో ఈ నిబంధనను రుద్దడం సమంజసం కాదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ వాదనలను పరిశీలించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం, ఈ పిటిషన్‌పై వచ్చే వారం సమగ్ర విచారణ జరిపేందుకు అంగీకారం తెలిపింది. ఈ విచారణపై దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ పాఠశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.

## వడదెబ్బతో భూపాలపల్లిలో నలుగురు మృతి

**వరంగల్, మే 22 (ప్రభాత ఉదయం):**

మొగుళ్లపల్లి మండలం పోతుగల్లుకు చెందిన సక్కమ్మ(59), చిట్యాల మండలం చల్లగరిగెకు చెందిన పోషయ్య, కాటారం మండలం శంకరంపల్లికి చెందిన సమ్మక్క(65) వడదెబ్బ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఒక్కరోజే 22 మంది వడదెబ్బతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొమ్మిది మంది వడదెబ్బ బారినపడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం సమయంలో బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ మరణాలు కూడా పెరుగుతున్నాయి. తీవ్రమైన ఎండలతో చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనులు చేసే కార్మికులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు.


# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం






**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 22 ( ప్రభాత ఉదయం)**

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశు భ్రతకు కూడా ప్రాధాన్యత ఇస్తేనే ఆరోగ్యంగా ఉండవచ్చని ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న యూత్ వీక్ సెలబ్రేషన్స్ లో శుక్రవారం గద్వాలలోని సోమనాద్రి మైదానంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు అధికారులతో పాటు యువత పాల్గొని మైదానం పరిసరాల్లో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి డివైఎస్ఓ మాట్లాడుతూ పరిసరాలను శు భ్రంగా ఉంచుకోకుంటే దోమలు వ్యాపించి వివిధ రోగాల బారిన పడాల్సి వస్తుందన్నారు. వాతావరణంలో కాలుష్యాన్ని నివారించేందుకు యువత తమ వంతుగా పరిసరాలను శు భ్రం చేయడం, మొక్కలను నాటి సంరక్షించడం వంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేష్మ ఇలియాజ్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మన్సూర్ అహమ్మద్, విశ్రాంత పిడి ప్రభాకర్, విజయ్ కుమార్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.



అన్నపూర్ణ హోటల్ ముందు అంజయ్య నగర్ కాలనీ వాసులు నిరసన...

## అన్నపూర్ణ హోటల్‌లో కలుషిత ఆహారం: ఐదుగురికి తీవ్ర అస్వస్థత!

### పాడైపోయిన చికెన్ వడ్డించడమే కారణమని స్థానికుల ఆగ్రహం

### ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డివిజన్ నాయకుల డిమాండ్

**శేరిలింగంపల్లి : మే 22, (ప్రభాత ఉదయం)**

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటల్ నిర్వాహకుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. అంజయ్య నగర్‌లో ఉన్న అన్నపూర్ణ హోటల్ లో భోజనం చేసిన ఐదుగురు వ్యక్తులు తీవ్ర ఫుడ్ పాయిజనింగ్‌కు గురయ్యారు. హోటల్‌లో తిన్న కాసేపటికే వారికి విపరీతమైన వాంతులు కావడం, అస్వస్థతకు లోనుకావడంతో పరిస్థితి విషమించి వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. హోటల్ నిర్వాహకులు లాభాల కోసం కక్కుర్తి పడి పాడైపోయిన చికెన్, గడువు ముగిసిన ఆహార పదార్థాలను ఉపయోగిస్తున్నారని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి నాణ్యత లేని ఆహారాన్ని వడ్డించడం వల్లే ఈ దారుణ సంఘటన చోటుచేసుకుందని వారు మండిపడుతున్నారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్న ఇటువంటి హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ (ఆహార భద్రత) అధికారులు వెంటనే స్పందించి, తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ కాలనీ ప్రెసిడెంట్ నరసింహసాగర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క అన్నపూర్ణ హోటల్ మాత్రమే కాకుండా, అంజయ్యనగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న అన్ని హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లలో క డా అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలన్నారు. నాణ్యతలేని నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు వాడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఆంధ్ర శీను, కృష్ణ సాగర్, రవి సాగర్, సీతారాం సాగర్, వేలాద్రి, రాజు, తిరుపతయ్య సాగర్, గణేష్, రోహిత్ తదితర నాయకులు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.



## పాపిరెడ్డి నగర్‌ను అభివృద్ధిపరిచేందుకు అహర్నిశలు కృషి

### పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి

**కూకట్ పల్లి, మే 22 (ప్రభాత ఉదయం)**

పాపిరెడ్డి నగర్ కాలనీ ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి సమస్యలు లేకుండా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నెంబర్ 20సి లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల ను పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉట్ల చంద్రారెడ్డి స్థానిక ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆదేశాలతో జిహెచ్ఎంసి అధికారులు సహకారం తో రోడ్ల మరమ్మతులను శు క్రవారం చేయించారు. త్వరలోనే స్కూల్స్ రి ఓపెన్ కావడం జరుగుతుందని, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా, వర్షా కాలం వస్తున్నందున గుంతలల్లో నీరు నీలిచి దోమలు చేరడం వలన డెంగ్యూ జ్వరాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్. భగవంతరెడ్డి, లక్ష్మణ్, అరుణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా?

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్నీ' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఎఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఇక, ఈ కేసులో సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## భవననిర్మాణ సెంట్రింగ్ కార్మికుల పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలసిన ఆరే మైసమ్మ బిల్డింగ్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ యూనియన్ అసోసియేషన్






**గండిపేట్,మే22(ప్రభాత ఉదయం)**

ఆరెమైసమ్మ బిల్డింగ్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ యూనియన్ నూతన కమిటీ అధ్యక్షులు తలారి పెంటయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలసి భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల కష్టాల గురించి వివరించారు. సెంట్రింగ్ గుత్తేదారుల చాలా ఇబ్బందుల్లో ఉన్నారని,55 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని,ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని,సెంట్రింగ్ పనిచేస్తూ కార్మికులు చనిపోతే ప్రభుత్వం 20లక్షల ప్రమాద బీమా కల్పించాలని,సెంట్రింగ్ ఆత్మగౌరభవనానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం అందించారు.అనంతరం ఇంద్రపార్క్ ధర్నాచౌక్ లో సెంట్రింగ్ యూనియన్ ధర్నాలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీ యూనియన్ ఉపాధ్యక్షులు ఎండి గౌస్,పి.రాజు,కే.రమేష్, కార్యదర్శులు,సత్యనారాయణ, అంజిరెడ్డి,ప్రధాన కార్యదర్శులు,సత్యనారాయణ,రాములు, క్యాషియర్స్, కే.సత్యనారాయణ, జగన్, సెంట్రింగ్ మేస్త్రీలు,తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్ మండలంలో జరిగిన భూ కుంబకోణంపై విచారణ జరిపించాలి: తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, మే 22 (ప్రభాత ఉదయం)**

శంషాబాద్ మండలంలో జరిగిన రూ.1000 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూముల కుంబకోణంపై సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ చేత విచారణ చేయించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మద్యాహ్నం మైలార్దేవుపల్లి లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో –ఆయన కార్యకర్తలతో కలసి మాట్లాడారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ప్రైవేటు వ్యక్తులకు బదలాయించారని, అలా బదలాయించిన 94 ఎకరాల ప్రొసిడింగ్స్ ను వెంటనే రద్దు చేయాలన్నారు. మిగిలిన 176 ఎకరాల చుట్టు రక్షణ గోడలను, ఇది ప్రభుత్వ భూమి అంటు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని భూములు అన్యాక్రాంతం అవుతుంటే, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రకాశ్ గౌడ్ నిద్ర పోతున్నారా.. ? అని శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. లేదా ఈ వెయ్యి కోట్ల స్కామ్ లో ఆయన కూడా భాగస్వామా చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి పేరు చెప్పుకునే తిరిగే ఓ రాష్ట్ర స్థాయి సొసైటీ వైస్ చైర్మన్ గా ఉన్న వ్యక్తి ఈ భూముల కుంబకోణంలో చక్రం తిప్పారని తెలుస్తు ందని ఆయన వెనుకాల ఉన్న పెద్దలెవరో సమాధానం చెప్పాలన్నారు. శంషాబాద్ మండలంలోని సర్వే నెంబర్ 172 నుంచి 180 వరకు ఉన్న వివాధస్పద ప్రభుత్వ భూములను, సర్వే నెంబరు 626/1 పరిధిలో క్రిమినల్ కేసులు ఉన్న భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమైన పని అన్నారు. ప్రభుత్వ భూమిపై నిర్ణయం తీసుకోవాలంటే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి వెళ్లాలన్నారు. అయితే ఇక్కడ శంషాబాద్ తహసీల్దార్ తానే సీసీఎల్ ఏ కమిషనర్ అనుకుని 2026 ఫిబ్రవరి 28న అడ్డగోలుగా ప్రొసిడింగ్స్ ఇవ్వడం బాధాకరమన్నారు. ఈ భూ కుంబ కోణంపై జరుగుతున్న ఏసీబీ విచారణ ఎక్కడి వరకు వచ్చిందో ప్రజలకు తెలియజేయాలన్నారు. విలేకరుల సమావేశంలో బీజేపీ నాయియలు సి బుచ్చిరెడ్డి, పి సంతుగౌడ్, బొమ్మరాజు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.


తోకల శ్రీనివాస్ రెడ్డి


విలేకరుల సమావేశంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి




# రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, భట్టి విక్రమార్కను కలిసిన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సదాలక్ష్మి

**రాజేంద్రనగర్, మే 22(ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా ప్రభుత్వం తనను నియమించి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క లను ఏ సదాలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. తాను పార్టీలో చేసిన సేవలను గుర్తించి మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించటం ఎంతో సంతోషంగా ఉందని అందుకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సదాలక్ష్మి మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళలకు అన్యాయాలు జరగకుండ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఏ మహిళకు అన్యాయం జరగకుండా మహిళా కమిషన్ ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.



# నాలుగు దశాబ్దాల మైలురాయిని దాటిన ఆర్‌బీవీఆర్ఆర్

### ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా

**రాజేంద్రనగర్,మే22(ప్రభాత ఉదయం)**



పోలీసు నాయకత్వం,ప్రజా సేవలో మైలురాయిని హైదరాబాద్ లోని రాజా బహదూర్ వెంకటరామరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ చేరుకోవడం సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.శుక్రవారం నాలుగు దశాబ్ధాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వేడుకలకు గవర్నర్ హాజరయ్యారు. అకాడమీ ప్రాంగణం కేవలం ఒక వేడుక స్థలంగా మాత్రమే కాకుండా,సంస్థాగత ఆత్మపరిశీలన,సమిష్టి జ్ఞాపకాలు,నూతన సంకల్పాలకు వేదికగా నిలిచిందన్నారు.పోలీసు శిక్షణ,వృత్తిపరమైన ప్రతిభ,ప్రజా నాయకత్వానికి అంకితభావంతో నలభై సంవత్సరాల సేవలను పూర్తి చేసుకున్న ఈ అకాడమీ తన 40వ రైజింగ్ డే వేడుకలను ఘనంగా ముగించింది.ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్లు,సీనియర్ పోలీసు అధికారులు,శిక్షణార్థులు,భాగస్వామ్య సంస్థలు,పోలీసు విభాగానికి చెందిన పలువురు ప్రముఖులు,ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ,ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీకి సేవలందించిన మాజీ డైరెక్టర్లు సి.అంజనేయరెడ్డి, ఏవిసుబ్బారావు కె.అరవిందరావు, ఎం.రతన్,ఎం.మలకొండయ్య,జితేందర్,వికె.సింగ్,సందీప్ శాండిల్య,ఏఆర్ శ్రీనివాస్,సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 27 కేంద్రాలలో విత్తన విక్రయ మేళాలు

**బుద్వేల్, మే 22 (ప్రభాత ఉదయం)**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని 27 కేంద్రాలలో ఈ నెల 23 నుంచి విత్తన విక్రయ మేళా లు నిర్వహిస్తున్నట్లు వర్సిటీ ఉ ప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఓ ప్రకటన లో తెలిపారు. విత్తన విక్రయ మేళా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాజేంద్రనగర్ లో శనివారం ఉదయం 9 :30 గంటలకు ప్రారంభిస్తారన్నారు. ఈ నెల 18 నుంచి 23 వరకు అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్న రైతులు విత్తనాలు తీసుకువెళ్లవచ్చున్నారు. అడ్వాన్స్ గా బుక్ చేసుకున్న రైతులకు విత్తనాలు ఇచ్చిన తర్వాత మిగిలిన విత నాలను మిగతా రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. విత్తన కొనుగోళ్లు, విత్తన లభ్యత లను సంబందించిన కేంద్రాల ఇంచార్జీల నుంచి ముందస్తుగా సమాచారం తెలుసుకుని అడ్వాన్స్ బుకింగ్ చేసుకోని రైతులు ఆయా కేంద్రాలకు కొనుగోలు కు వెళ్లాలని సూచించారు. ప్రతి రైతు సంబందిత విక్రయ కేంద్రాల నుంచి విత్తనం కొనుగోలు చేసే టప్పుడు విశ్వవిద్యాలయం అధికారిక రసీదు తో పాటు సంబం దిత సాంకేతిక పత్రాన్ని విధిగా ఆయా శాస్త్రవేత్తల నుంచి పొందాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విక్రయ కేంద్రాలలో సంయమనం పాటిస్తు విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.


చింతకుంట పార్కు వద్ద అక్రమ నిర్మాణం


# చింతకుంట పార్కు వద్ద అక్రమ నిర్మాణం కూల్చివేత

**బుద్వేల్, మే 22 (ప్రభాత ఉదయం)**

హైదరరీడ చింతకుంట పార్కు పక్కన గుడిసెలు ఉన్న ప్రాంతం లో మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను శు క్రవారం ఉదయం అత్తాపూర్ సర్కిల్ అధికారులు కూల్చివేశారు. చింతకుంట పార్కులో మార్నింగ్ వాక్ చేసే వారు ఈ అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయగా, అధికారులు వెంటనే స్పందించి కూల్చివేశారు.


అక్రమ నిర్మాణం కూల్చివేత




ప్రభాత్ కుమార్ ఝా

# కంటైనర్ లారీని ఢీ కొట్టిన వాగనార్ కారు

**బుద్వేల్ , మే 22 (ప్రభాత ఉదయం)**

: హిమాయత్ సాగర్ ఔటర్ రింగురోడ్డుపై ఆగి ఉన్న ఓ కం టైనర్ లారీ ని వెనుకాల నుంచి వేగంగా వెళ్లిన కారు ఢీ కొట్టడంతో కారు నడుపుతున్న ప్రేమావతిపేట్ బవానీ కాలనీకి చెందిన ప్రభాద్ కుమార్ ఝా (37) అక్కడిక్కడే మృతి చెందాడు. శుక్రవారం ఈ సంఘటన జరిగింది. అప్పా జంక్షన్ నుంచి శంషాబాద్ వైపు వెళ్తున్న ఓడీ19బి 8138 నెంబరు వాగనార్ కారు హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఆగి ఉన్న కంటైనర్ లారీ ని వెనుకాల నుంచి వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు బాగం నుజ్జు నుజ్జు అయ్యింది. కారు నడుపుతున్న ప్రభాత్ కుమార్ ఝా అక్కడిక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు బి చేస్తున్నారు.

# కార్మికులకు కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలి

**బుద్వేల్, మే 22 (ప్రభాత ఉదయం) :**

జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేసే కార్మికుల వేతనాలు నెలకు రూ.26వేలకు పెంచాలని రంగారెడ్డి జిల్లా ఏఐటీయుసీ కార్యదర్శి, మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన లో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు మాత్రమే వర్తిస్తాయన్నారు. మునిసిపల్ కార్పోరేషన్ లో పనిచేసే కార్మికులకు కనీస వేతనంగా రూ.16వేలు ప్రకటించారని, ఈఎస్ఐ, పీఎఫ్ పోను కేవలం రూ. 13 వేలు మాత్రమే కార్మికులకు అందుతుందన్నారు. అలా కాకుండ కార్మికులకు రూ. 26వేలు వేతనంగా పెంచాలన్నారు. హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పోరేషన్ లలో 90 వేల మంది బికార్మికులు పనిచేస్తున్నారని, వారందరికి రూ. 26వేలుగా వేతనాన్ని ప్రకటించాలన్నారు.


వనంపల్లి జైపాల్ రెడ్డి

### ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ నాయకులు

# ముందుండి పనిచేయాలి

## పొన్నమోని మల్లేష్ యాదవ్

**బుద్వేల్ , మే 22 ప్రభాత ఉదయం**

మైలార్దేవుపల్లి డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొన్నమోని మల్లేశ్ యాదవ్ సూచించారు. శుక్రవారం మైలార్దేవుపల్లి డివిజన్-2 కార్యాలయంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లేశ్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) సర్వే పై నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించాలన్నారు. సర్వే సక్రమంగా జరుగుతుందా లేదా.. చూడాలన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అడికె రాజు, అడికె మహేందర్, బల్ల శ్రీనివాస్ యాదవ్, జి శ్రవణ్ కుమార్, గూడురి అంజి, రామక్రిష్ణ, జోగు నగేశ్, పి నందు. రవి కుమార్, సురేశ్ యాదవ్, సాయి కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

# బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్తపై బీజేపీ నాయకుడు దాడి

## పోలీసులకు ఫిర్యాదు... కేసు నమోదు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 22 (ప్రభాత ఉదయం)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గద్వాల మున్సిపాలిటి పరిధిలోని 36వ వార్డులో గద్వాల మున్సిపల్ అధికారులు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో గందరగోళానికి గురి చేసింది. శుక్రవారం ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ కోసం లబ్దిదారులకు ఆధార్ అప్డేట్ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి 36 వ వార్డు కౌన్సిలర్ సునీత భర్త రాముతో పాటు మాజీ కౌన్సిలర్ బీజేపీ నాయకులు రజక జయశ్రీ భర్త రజక నర్సింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరి మద్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో బీఆర్ఎస్ నాయకులు కమ్మరి రాముపై బీజేపీ నాయకులు రజక నర్సింహులు చేయి చేసుకోవడంతో అక్కడ ఉన్నవారు గందరగోళానికి గురయ్యారు. దీంతో ఒకరిపై నొకరు మాటల యుద్దం కొనసాగింది. గతంలో 2023 లో కౌన్సిలర్ గా ఉన్న రజక జయశ్రీ కూడా కమ్మరి రాము పై దాడి చేయడం అప్పట్లో సంచలనంగా మారింది. బీజేపీ నాయకులు రజక నర్సింహులు దాడికి పాల్పడినట్లు బీఆర్ఎస్ నాయకుడు కమ్మరి రాము పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కల్యాణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కమ్మరి రాము మీడియా తో మాట్లాడుతూ..ప్రజా క్షేత్రం లో గెలుపు ఓటములు సహజమే కానీ ప్రతి సారి మా పై దౌర్జన్యం చేస్తూ మమ్మలను మరియు వార్డు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.. 10 ఏళ్ళుగా బీజేపీ కౌన్సిలర్ గా రజకజయశ్రీ ఎన్నో అక్రమాలకు పాల్పడడం జరిగిందని,



అక్రమాలు తవ్వి వారి బండారం బయటకు తీస్తామని బీఆర్ఎస్ నాయకులు రాము తెలిపారు.

**చిల్లర రాజకీయాలు మానుకోవాలి: బీజేపీ నాయకులు**

36 వ వార్డు కౌన్సిలర్ భర్త కమ్మరి రాము చిల్లర రాజకీయాలు మానుకోవాలని బీజేపీ నాయకులు రజక నర్సింహులు అన్నారు. 36వ వార్డు కౌన్సిలర్ గా గెలిచి 4 నెలలు కాలేదు అప్పుడే దౌర్జన్యాలకు దిగుతున్నాడని ఆయన ఆరోపించారు. మున్సిపల్ అధికారులు నిర్వహించిన పెన్షన్ లైవ్ వెరిఫికేషన్ కార్యక్రమంలో తాము వార్డు ఆఫీసర్ వద్ద పలు అంశాలపై చర్చించుకుంటున్న సమయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ కమ్మరి సునీత వద్ద అకారణంగా దూషించాడని ఆయన ఆరోపించారు... ఒక మాజీ కౌన్సిలర్ భర్త అని చూడకుండా దిగజారుడు మాటలతో దుర్భాసలాడుకుంటూ రోడ్డుపై నిలబడిన వారి పైకి ఈ కమ్మరి సునీత రాము వెళ్లడం ఎంత వరకు కరెక్ట్ అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ వార్డులు లో అక్రమాలు చేస్తున్నాడని, నిలదీసినందుకే దూషించాడని ఆరోపించారు. మాజీ కౌన్సిలర్ రజక జయశ్రీ నరసింహులు 15 ఏండ్లు ప్రజలకు ఎన్నో సేవలందించారని ఈ సందర్భంగా గుర్తు ఛేశారు.



# సీఎం ప్రకటించిన కనీస వేతనాలను సవరించాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 22(ప్రభాత ఉదయం)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాలను సవరించి ప్రతి కార్మికుడికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం గద్వాలలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవని కార్మికులు,కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను పట్టించుకోలేదని తెలిపారు. కనీస వేతనాలను రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలుగా విభజించి వేతనాలు వేరు వేరుగా ప్రకటించడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. వేతనాలను అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్,హై స్కిల్డ్ అనే 4 కేటగిరీలుగా విభజించి అన్ని రంగాలలో ఒకే రకంగా వేతనాలను పెంచడం వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల పెంపులో కరువు భత్యానికి సంబంధించిన అంశాన్ని గాలి వదిలేసారని విమర్శించారు. కార్మిక సంఘాలు కనీస వేతనాలు సలహా మండలి సిఫార్సులను పరిగణలోకి తీసుకోకుండా మంత్రివర్గ ఉప సంఘం పేరిట ఏకపక్షంగా కనీస వేతనాలు నిర్ణయించడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు నర్సింహులు, గోవిందు, మోష, రాముడు ముఖన్నా, నరసింహ, ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో వార్డు సభ్యురాలు నటల అనిత రమేష్ తో కలిసి భూమి పూజ చేసిన సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహా

# గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తాం

### సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహా

### ప్రొద్దుటూరులోని 3వ వార్డులో సొంత నిధులతో నూతన డ్రైనేజీ నిర్మిస్తున్న అనిత రమేష్

శంకర్ పల్లి, మే 22(ప్రభాత ఉదయం) గ్రామాభివృద్ధి కోసం గ్రామ వార్డు సభ్యులు, నాయకులు, ప్రజల సమన్వయంతో కృషి చేస్తామని శంకర్పల్లి మండలం ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహా అన్నారు. శుక్రవారం పొద్దుటూరులోని 3వ వార్డులో ఆ వార్డు సభ్యురాలు నట్టల అనితరమేష్ ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో నూతన డ్రైనేజీ నిర్మాణా కార్యక్రమం నిర్వహించగా, గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహా,వార్డు నెంబర్లతో కలిసి భూమి పూజ చేశారు. 3వ వార్డులో ఏ సమస్య ఉన్న తన వంతు సహకారం అందిస్తూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని అనిత రమేష్ అన్నారు. వార్డు సభ్యురాలు మాట్లాడుతూ ...వార్డులో మౌలిక వస్తువుల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఇందుకు అందరి సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి, ఎంకెపల్లి మాధవ్, బేగారి సింహం రాజు,కవేలి తిరుపతి రెడ్డి,కోటే ప్రశాంత్,గ్రామ పెద్దలు పట్నం మోహన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లారెడ్డి,కటికే శ్రీనివాస్, పులకండ్ల గోపాల్ రెడ్డి,కొలను శేఖర్,తదితరులు పాల్గొన్నారు.



బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కు వినతి పత్రం అందజేస్తున్న తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర శాఖ అద్యక్షులు నేదునూరి కనకయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్, రాష్ట్ర శాఖ యువజన విభాగం అధ్యక్షుడు కాకులారం కృష్ణ

# కుమ్మర ఆత్మ గౌరవ భవన్‌కు నిధులు కేటాయించాలి

### రాష్ట్ర శాఖ అధ్యక్షులు నేదునూరి కనకయ్య

**హైదరాబాద్, మే22(ప్రభాత ఉదయం)**

తెలంగాణరాష్ట్రకుమ్మరఆత్మగౌరవభవన్ నిర్మాణ నిధుల మంజూరూ చేయాలని బీ సీ ఫైనాన్స్ కార్పొరేషన్చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను తెలంగాణ కుమ్మర నేదునూరి సంఘం కనˇయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శికొల్లూరి అనిల్ కుమార్ కలిసి కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని సంక్షేమ భవన్ (మాసబ్ ట్యాంక్)లో బీసీ ఫైనాన్సు కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ కుమ్మరకుమ్మర్ల సామాజిక ఆర్థిక విద్యా సాంస్కృతిక వికాసానికి యువత మహిళల ఉపాధి సాంకేతిక శిక్షణ వృత్తి నైపుణ్యానికి కేంద్రంగా విలసిల్లే తెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మ గౌరవభవన్ నిర్మాణానికి బడ్జెట్ నిధుల కేటాయింపుకు నిధుల మంజూరి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి తెలంగాణ బీ 'సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ సంసిద్ధతను వ్యక్తం చేశారు. తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర శాఖ చేసిన విజ్ఞప్తికి సానుకూలంగాస్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే బీసీల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయించనున్నట్లు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కార్యాలయంలో సంగం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కాకులారం కృష్ణ తో కలిసి ప్రతినిధుల బృందం బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి కాంత్ గౌడ్ కి ఆత్మ గౌరవభవన్ నిర్మాణానికి నిధుల మంజూరి కి వినతిపత్రం సమర్పించారు.



# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతానియమాలు పాటించాలి

### గ్రామ సర్పంచ్ టీ. మహేశ్వరీ సుధాకర్ గౌడ్

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 22(ప్రభాత ఉదయం)**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శుక్రవారం అయిజ మండలం చిన్నతాంద్ర పాడు గ్రామంలో రోడ్డు భద్రత అంశం పై వాహనం చోదకులకు గ్రామ సర్పంచ్ టీ. మహేశ్వరీ సుధాకర్ గౌడ్ అవగాహన కల్పించారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రతి వార్డుమెంబర్ తమ తమ వార్డులలో ట్రాఫిక్, రోడ్డు భద్రతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,చిన్నపాటి నిర్లక్ష్యం ప్రాణాలకు దారితీస్తుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు.



# ఘనంగా వడ్డేపల్లి నరసింహారావు 12వ వర్ధంతి వేడుకలు

### ప్రజాసేవకు జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడు వడ్డేపల్లి నర్సింగరావు.. బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, మే 22 (ప్రభాత ఉదయం)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు 12వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వివేకానంద నగర్ కాలనీలోని వీఎన్ఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన కుమారుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని స్వర్గీయ నర్సింగరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ నర్సింగరావు ప్రజాసేవకు జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందించారని, రాజకీయాల్లో విలువలు, నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమతో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల స్థానిక నాయకులు, అభిమానులు, కాలనీవాసులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు కి ఘన నివాళులు అర్పించారు.

# ఘనంగా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

### శ్రీ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దొడ్ల రామకృష్ణ గౌడ్

**కూకట్ పల్లి, మే 22 (ప్రభాత ఉదయం)**



ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు మాజీ కార్పొరేటర్ కార్యాలయం వద్ద అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభసందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ లోని షిరిడి సాయిబాబా దేవాలయంలో వెంకటేష్ గౌడ్ పేరుమీద హారతి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డివిజన్ పరిధిలోని సాయి నగర్ (రాఘవేంద్ర నగర్) కాలనీ లోని శ్రీ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో యువనేత ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనం అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, పాండుగౌడ్, చిన్నోళ్ల శ్రీనివాస్, వాసుదేవరావు, వెంకటేష్, చాణిక్య, హరీష్, కటికరవి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలి

### మక్తల్ టౌన్బిజెపి కార్యదర్శి రాజు

**నారాయణపేట్ జిల్లా ప్రతినిధి, మే 22(ప్రభాత ఉదయం)**

మక్తల్ నియోజకవర్గం లోని మాగనూరు మండలం పరిధిలోని ఓబులాపురం వాగు, దాసరిపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మక్తల్ టౌన్ బిజెపి కార్యదర్శి రాజు ఆరోపించారు.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న టిప్పర్ లు వేగంతో వెళ్తుండటంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. టిప్పర్ లపై తాటిపత్రులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నారని, ఓవర్‌లోడ్‌తో, ఓవర్‌స్పీడ్‌గా రోడ్లపై నిర్లక్ష్యంగా నడుపుతున్నారు అని అన్నారు.ఇసుక రేణువులు ఎదురుగా వచ్చే ద్విచక్ర వాహనదారుల కళ్లలో పడుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఇప్పటికే పలువురు వాహనదారులు కిందపడి గాయపడిన సంఘటనలు జరిగినట్లు ప్రజలు చెబుతున్నారు. స్థానికులు ప్రశ్నిస్తే టిప్పర్ డ్రైవర్లు బెదిరింపులకు దిగుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇసుక మాఫియా తమ లాభాల కోసం అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిస్థితి ఏర్పడింది అని, అనుమతులు ఉన్న వాహనాలు మాత్రమే నిబంధనలకు లోబడి తాటిపత్రులు కప్పి రవాణా చేయాలని, అక్రమంగా నడుస్తున్న టిప్పర్లను వెంటనే సీజ్ చేసి, సంబంధిత యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు.



# కాలం చెల్లిన విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 22(ప్రభాత ఉదయం):**

వడ్డేపల్లి మండలం శాంతినగర్ లోని పలు విత్తన దుకాణాల్లో శుక్రవారం టాస్క్ ఫోర్స్ టీం అకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీలలో అలంపూర్ టెక్నికల్ ఏవో సుబ్బారెడ్డి , శాంతినగర్ సీఐ శంకర్, ఎస్ఐ నాగ శేఖర్ రెడ్డి, వడ్డేపల్లి ఎంఏఓ రాధ పాల్గొన్నారు. కాలం చెల్లిన విత్తనాలు మరియు లూజ్ విత్తనాల అమ్మకాలు జరపకూడదని ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లు అమ్మకూడదని రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని డీలర్లకు సూచించారు. లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.